ప్రజాశక్తి

మంగళవారం 18 నవంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

శిశు మరణాలను అరికట్టాలి

ఘనంగా ప్రీ మెచ్యూరిటీ డే

- హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ
- జేసీ గోపాల కృష్ణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జేసీ గోపాల కృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నెలలు నిండని శిశువుల మరణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ వైద్యాధికారులను ఆదేశించారు. ప్రకాశం భవనంలోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వరల్డ్ ప్రీ మెచ్యూరిటీ డేను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రతి ఏటా నవంబర్ 17న వరల్డ్ ప్రీమెచ్యూరిటీ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గర్భిణీకి సకాలంలో సేవలందించి నెలలు నిండని శిశు మరణాలను నివారించాలని ఆదేశంచారు. నెలలు నిండకుండా పుట్టిన శిశువులు వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ఉద్ధేశ్యమన్నారు. నెలలు నిండకుండా పుట్టే శిశువుల ఆరోగ్యం, మనుగడ కోసం తగిన సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించడం, అకాల శిశువులు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, వైకల్యాలు అభివద్ధిలో జాప్యాలను తగ్గించడం, ముందస్తు జనన నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గర్భిణీ ఎఎన్ఎం వద్ద రిజిస్టేషన్ అయినా తరువాత ఆమెకు అన్ని సేవలు సకాలంలో అందించి ఎంసిపి కార్డులో నమోదు చేయాలన్నారు. ప్రమాద సంకేతాలు (హైరిస్క్) గర్భిణులను గుర్తించి వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి సిఫారసు చేయాలన్నారు. నెలలు నిండకుండా పుట్టిన పిల్లలకు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన వసతుల గురించి గర్భిణి బంధువులకు తెలియజేయాలన్నారు. తద్వారా నెలలు నిండని శిశు మరణాలను నివారించ వచ్చన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 15 మిలియన్ల మంది పిల్లలు అకాల శిశువులుగా జన్మిస్తున్నారని తెలిపారు. పుట్టే పది మంది శిశువులలో ఒకరు నెలలు నిండని వారుగా పుడుతున్నారన్నారు. ఈ అకాల ప్రసవం గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి, జననాలతో ఎదురయ్యే సవాళ్లపై దృష్టి సారించడానికి మెచ్యూరిటీడే నిర్వహిస్తున్నట్లు

▶ 2లో

గ్రానైట్ ఫ్యాక్టరీలపై అదనపు భారం

- నెలకు రూ.10 కోట్లపైనే
- ప్రైవేటు సంస్థ ఎంఆర్‌కు రాయిల్టీ వసూలు ఇచ్చిన ఫలితం
- ఒక్కో కంపెనీపై రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకూ వడ్డింపు

పజాశక్తి-ఒంగోలుబ్యూరో

ప్రైవేటీకరణ ఫలితం ఏమిటో ఇపుడు కీలకమైన గ్రానైట్ రంగంలో రుచి చూస్తున్నారు. ప్రైవేటీకరణ పదాన్ని ఇప్పటి వరకూ ఈ రంగంలో వినిపించలేదు. విన్నాక దాని ప్రభావం ఏమిట నేది తెలిసింది. కోట్లలో అదనపు భారం గ్రానైట్ ఫ్యాక్టరీలపై పడుతోంది. రాయల్టీ వసూళ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటుపరం చేసింది. ఎఎంఆర్ అనే సంస్థకు అప్పగించింది. కాంటాక్టు పద్ధతిలో చేజిక్కించుకున్న ఆ సంస్థ వచ్చి రాగానే ఇష్టారాజ్యంగా చెక్‌పోస్టులు పెట్టి వసూళ్లను ప్రారంభించింది. వాళ్ల ఇష్టమొచ్చినట్లుగా ధరలు నిర్ణయించారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు అనేది ప్రశ్నార్థకంగా మారింది. తాము ఎంత చెబితే అంత ఇవ్వాల్సిందేనన్న పట్టులో ఉన్నారు. ఫ్యాక్టరీల ఆందోళనతో చర్చలు జరిగాయి. మంత్రులు జోక్యం చేసుకున్నారు. మధ్యే మార్గంగా చర్చలు జరిపి రాజీలు చేశారు. అయినా ప్రభుత్వం నిర్ణయించిన రాయల్టీ కంటే అదనంగా నిర్ణయించారు. దీని వల్ల చీమకుర్తి, మార్టూరు ప్రాంతాల్లో గ్రానైట్ ఫ్యాక్టరీలపై నెలకు అదనంగా రూ.10 కోట్లకుపైగానే భారంపడుతుందని అంచనా. యజమానులు అదనంగా ఎంత భారం పడు తుందనే గణాంకాలు తీశారు. ప్రతి ఫ్యాక్టరీకి నెలకు రూ.50 వేల నుంచి రూ.లక్షల్లో అదనంగా భారం పడుతోంది. ఇదంతా ఎవరు తిన్నట్లు? అప్పులు తెచ్చి కొందరు..బ్యాంకుల్లో రుణాలు తీసుకుని కొందరు...ఆస్తులు అమ్ముకుని కొందరు పెట్టుబడులు పెట్టి గ్రానైట్ ఫ్యాక్టరీలు స్థాపించారు. వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లాలో

▶ 2లో

ఒక్క అవకాశం ఇస్తే

రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారు

- టిడ్కో ఇళ్లను నాశనం చేశారు
- మంత్రులు గొట్టిపాట్టి, పి. నారాయణ

కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్ , నారాయణ

ప్రజాశక్తి- అద్దంకి

అభివృద్ధి చేస్తారని నమ్మిన ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి అధికారం కట్టబెడితే, జగన్మోహన్ రెడ్డి వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మిగిల్చారని రాష్ట్ర విద్యుత శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ మంత్రి నారాయణతో కలిసి అద్దంకిలో మంత్రి గొట్టిపాటి సోమవారం పలు అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత ద్వారకా నగర్‌లో రూ.4.60 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్‌ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం అద్దంకి టౌన్ మొండితోకపాలెంలో రూ.7.25 కోట్లతో పూర్తి నిర్మించిన సీసీ రోడ్ల, డ్రైనేజీ కాలువలను ప్రారంభించారు. అద్దంకి టౌన్ లోని పసుమర్తి పాలెంలో రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు. అద్దంకి జూనియర్ కళాశాలలో రూ.25 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన డైనింగ్ హాల్ భవనాన్ని ప్రారంభించారు. అదే కళాశాలకు చెందిన 230 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నెడ్ క్యాప్, అసిస్ట్ సేవా సంస్థ సహకారంతో ఉచితంగా సైకిళ్ల అందజేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని ఆరోపించారు. పేదలకు అందించాల్సిన టిడ్కో ఇళ్లపైనా పగబట్టారని వాపోయారు. 90 శాతం పూర్తయి లబ్ధిదారులకు ఇవ్వాల్సిన వేలాది టిడ్కో ఇళ్లను కూడా వారికి అందించకుండా చేశారని విమర్శించారు. వీటిని మళ్లీ పునరుద్ధరించడానికి రూ.50 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. మున్సిపల్ మంత్రి నారాయణ దష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. త్వరలోనే టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామనిగొట్టిపాటి ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వ దెబ్బతో 25 ఏళ్లు వెనక్కి వెళ్లిన ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్లా పునర్నిమి స్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు

అద్దంకి అభివృద్ధికి మంత్రి నారాయణ బాసట...

అద్దంకి అబివృద్ధికి మున్సిపల్ మంత్రి నారాయణ అన్ని విధాలా సహకరిస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, నిర్మాణానికి కోట్లాది రూపాయిల నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలకు సీసీ రోడ్లు నిర్మించడంలో పూర్తి సహకారం అందించినట్లు స్పష్టం చేశారు. స్వయంగా మంత్రి నారాయణ ప్రభుత్వ పాఠశాలలను దత్తతకు తీసుకుని వాటిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివద్ధి చేయడం గొప్ప విషయమన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో అద్దంకిలో విద్యుత్ కష్టాలు, లో ఓల్టేజ్ సమస్యలు ఉండవన్నారు. పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 60 విద్యార్థులకు పది రోజుల్లో ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. అద్దంకి పట్టణానికి ట్రాఫిక్ సమస్యలు లేకుండా నూతన బైపాస్ నిర్మాణానికి రూ.18 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి

▶ 2లో

ఎనిమిదేళ్లుగా ఎదురు చూపులే..

▶ 3లో

జిజిహెచ్‌కు రోగుల తాకిడి

▶ 5లో

విశాఖ సిఐఐ సదస్సుతో

జిల్లాకు భారీగా పెట్టుబడులు

- మంత్రి డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

విశాఖలో నిర్వహించిన సిఐఐ సదస్సు ఫలితంగా ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులు,5 వేలకు పైగా ఉద్యోగాల కల్పనకు పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఈ నెల 14,15 తేదీల్లో విశాఖలో నిర్వహించిన సిఐఐ సదస్సు ద్వారా 614 ఎంఒయూలతో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగినట్లు తెలిపారు. అందులో ప్రకాశం జిల్లాకు రూ.3,704 కోట్ల పెట్టుబడులు, 5 వేలకు పైగా ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు కుదిరాయన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లాకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు తీసుకొచ్చిన సిఎం చంద్రబాబు నాయుడు,

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వంపై నమ్మకంతోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. ఇంటికొక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్నదే సిఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తెచ్చి, యువతకు ఉద్యోగాలు కల్పిస్తుంటే ఓర్వలేక వైసిపి నేతలు కడుపు మంటతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

గ్రానైట్ ఫ్యాక్టరీలపై అదనపు భారం..

(మొదటి పేజీ తరువాయి)

కీలకమైన ఉపాధి రంగం ఏమైనా ఉందంటే గ్రానైట్ ఫ్యాక్టరీలే. చిన్నచిన్న ఫ్యాక్టరీలు మొదలు భారీ ఫ్యాక్టరీలు జిల్లాలో ఉన్నాయి. విదేశాలకు ఎగుమతి చేసే కంపెనీలు కూడా ఉన్నాయి. ప్రముఖ రాజకీయనాయకులకూ ఫ్యాక్టరీలు, క్వారీలు ఉన్నాయి. ఈ సంస్థలన్నిటిపైనా ఇపుడు రాయల్టీ రూపంలో అదనంగా భారం పడుతోంది. ఇదేమైనా రాష్ట్ర ఖజానాకు చేరుతుందా?అంటే ఏమీలేదు. ఎఎంఆర్ అనే సంస్థకు వసూళ్ళు చేసుకున్నందుకు ప్రభుత్వం బ్లేడుకు అదనంగా రూ.5వేలు కలిపి రాయల్టీ నిర్ణయించింది. ఈ మేరకు కార్యకలాపాలు లేవు. అదనంగా వసూళ్లకు రంగం సిద్ధం చేసింది. ఈ మొత్తంలో రాజకీయ ముడుపులు, ఇతరత్రా ఉంటాయనే చర్చ కూడా లేకపోలేదు. ఉమ్మడి ప్రకాశంలో మొత్తం 6,157 ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటిల్లో పలు రకాలుగా ఉంటాయి.స్లాబ్‌లో లేని ఫ్యాక్టరీలు 2152 ఉన్నాయి. శ్లాబ్‌సిస్టమ్ కింద ఉన్నవి 2750, మల్టీబుల్ బ్లేడు ఫ్యాక్టరీలు 1250 ఉన్నాయి. వీటికి నిర్ణయించిన ధరలను చూస్తే సింగిల్‌బ్లేడుకు ప్రభుత్వం రాయల్టీ రూ.35 వేలు పెట్టగా అదనంగా రూ.10వేలు వసూలు చేస్తున్నారు. 5బ్లేడు ఫ్యాక్టరీలకు రూ.70వేలు నిర్ణయించగా అదనంగా రూ.20 వేలు పెట్టారు. 10,14,20 బ్లేడులు ఉన్న ఫ్యాక్టరీలకు రూ.70 వేలు రాయల్టీ ఉండగా అదనంగా రూ.30 వేల నుంచి రూ.80వేలు వరకూ ప్రైవేటు సంస్థకు చెల్లించాలని ఒప్పందం చేశారు. దీని వల్ల పరిశ్రమలపై చీమకుర్తి ప్రాంత ఫ్యాక్టరీలపై సగటున నెలకు రూ.5 కోట్లు, మార్టూరు ప్రాంత ఫ్యాక్టరీలపై మరో రూ.5 కోట్ల భారం పడుతుందని అంచనా వేశారు. ఇది ఏడాదికి రూ.120 కోట్లు మేరకు ఉంది. ఇదంతా ఫ్యాక్టరీల యజమానులకు అదనపు భారం. ఇంకా చెప్పాలంటే ఆదాయంలో బొక్కపడుతోంది. ఇదేమీ ప్రభుత్వానికి జమ కాదు. వసూళ్ల చేసినందుకు అదనంగా ఎఎంఆర్ సంస్థకు వచ్చే ఆదాయం. కేవలం వసూళ్ల కాంటాక్టు దక్కించుకున్నందుకే ఇంత ఆదాయం పొందుతోంది. కష్టపడి ఫ్యాక్టరీలు పెట్టి.. కార్మికుల శ్రమను దారిపోస్తే వారికి మిగులు చాలా తక్కువగా ఉంది. ఇప్పటికే అనేక సవాళ్ల సమస్యలతో 80 శాతంపరిశ్రమలు నష్టాల్లో ఉన్నాయి. ఏటా ఐదారు వందలు ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి. ఇపుడూ ఎక్కువ శాతం ఫ్యాక్టరీలు సమస్యలు సంక్షోభంలోనే ఉన్నాయి. కరోనా తర్వాత ఫ్యాక్టరీలు చాలా దెబ్బతిన్నాయి. ఇపుడు రాయల్టీ రూపంలో గ్రానైట్ పరిశ్రమపై అదనపు భారా లు మరింత నష్టాల పాల్జేస్తున్నాయని యజమానులు వాపోతున్నారు.

ఒక్క అవకాశం ఇస్తే..

రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారు

(మొదటిపేజీ తరువాయి)

నట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. విధంగా చెరువుకట్టను అభివద్ధి చేస్తామని చెప్పారు. చెరువుకట్ట నిర్వాసితులకు ఒక్కొక్కరికీ రెండు సెంట్ల స్థలానికి పట్టాలు మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షల వంతున నిధులు ఇస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

తాగునీటి పరిష్కారానికి

రూ.110 కోట్లు : మంత్రి నారాయణ

అద్దంకి పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి అమత్ పథకం కింద రూ.110 కోట్లు నిధులు మంజూరు చేస్తామని మున్సిపల్ మంత్రి నారాయణ ప్రకటించారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి సురక్షిత తాగునీరు అందిస్తామని తెలిపారు. అద్దంకి చెరువు అభివద్ధికి కూడా రూ.6 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జూన్ నాటికి టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. పేద ప్రజల కలల సాకారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

శిశు మరణాలను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అకాలంగా జన్మించిన శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించే ఆవశ్యకతను ఈ దినోత్సవం తెలియజేస్తుందన్నారు. అనంతరం నెలలు నిండని శిశువులపై తీసుకోవాల్సి.న జాగ్రత్తల పోస్టర్‌ను జేసీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ, డాక్టర్ హేమంత్, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

పత్తి కొనుగోలు కేంద్రంలో ఎమ్మెల్యే కందుల

మార్కాపురం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఎట్టకేలకు సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఇదే కేంద్రం గత రెండు నెలల ముందుగా ప్రారంభం కావాల్సి ఉంది. పత్తి దిగుబడుల సమయంలో కొనుగోలు కేంద్రం అందుబాటులో లేక ఇక్కడి రైతులు దళారుల వద్ద అధిక దిగుబడులన్నీ విక్రయించారు. అరకొరగా ఉన్న పత్తి దిగుబడులు ఇటీవల కురిసిన మొంథా తుపానుతో తడిసి ముద్దయ్యాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో 12 శాతం నాణ్యత ఉన్న పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్నందున 18-20 శాతం నాణ్యత కలిగిన పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. ఆ విధంగా రైతులను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, ఎఎంసి సెక్రటరీ కోటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు డి బాలాజీనాయక్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమం అందరి బాధ్యత

ప్రజాశక్తి-మార్కాపురం

వృద్ధాప్యంలోని తల్లిదండ్రుల సంక్షేమం మన అందరి బాధ్యత అని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యానల్ న్యాయవాది మొగల్ అన్వర్‌బేగ్ అన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, ఆరో అదనపు జిల్లా జడ్జి ఎం శుభవాణి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణ పరిధిలోనీ శ్రీఅల్లూరి పోలేరమ్మ దేవస్థానం సమీపంలో హోంగార్డు కాలనీలో వెల్ఫేర్ చట్టం-2007పై అవగాహన కార్యక్రమం సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా అన్వర్‌బేగ్ మాట్లాడారు.

రైలు నుంచి జారిపడి యువకుడు మృతి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మండలంలోని గజ్జలకొండ రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని రైల్వే పోలీసులు కనుగొన్నారు. ఆదివారం రాత్రి ప్రశాంతి రైలు నుంచి జారిపడి ఉండొచ్చని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. మృతి చెందిన యువకుడు పశ్చిమ బెంగాల్‌కు చెందిన సుమిత్ వింగ్(35)గా గుర్తించినట్లు రైల్వే ఎఎస్ఐ వెంగల్‌రెడ్డి తెలిపారు.

క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో 4వ రోజు సోమవారం ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (బాలురు)లో గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించారు. క్విజ్ పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎం మోషే, షేక్ బాషా, వై దత్తాత్రేయులు, సుప్రజ పాల్గొన్నారు.

ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కోరారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సోమవారం మంగళగిరిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి గిద్దలూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలను వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరారు. కొమరోలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి కోసం, కంభం ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కోసం తగిన నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డితో పాటు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఉన్నారు.

దావా సమన్లు

మహారాజశ్రీ కనిగిరి సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం : 111/2020

బిట్వీన్
కందుకూరి భాగ్యలక్ష్మీ ...వాది
మరియు
మంచికంటి వెంకట రంగసుబ్బారాయుడు ..ప్రతివాది

టు

ప్రతివాది :
మంచికంటి వెంకట రంగసుబ్బారాయుడు,
తండ్రి శ్రీనివాసరావు, వయస్సు 45 సం.లు
అడ్రస్సు : డోర్ నెం. 6-41, నక్కావారివీధి,
బేస్తవారిపేట గ్రామం, బేస్తవారిపేట మండలం,
ప్రకాశం జిల్లా,

పై దావాలో మీరు ప్రతివాది అయిఉన్నారు. పై దావాకు సంబంధించి శ్రీ కోర్టు వారి తరపున మీకు అనేక సార్లు దావాసమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitute Service ద్వారా మీకు సమన్లు, నోటీసు నిమిత్తం "ప్రజాశక్తి" ప్రకాశం జిల్లా ఎడిషన్ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు తే. 16-12-2025కి వాయిదా వేసినారు. కావున మీరు తేది. 16-12-2025 ఉ.గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపు గౌ. న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. మీరు హాజరు కానియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

// ఈ ప్రకటన శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము//

వాయిదా తేది : 16-11-2025.

సం/- షేక్ రబ్బాని,
వాది తరపున న్యాయవాది,
కనిగిరి, ప్రకాశంజిల్లా
సెల్ : 7386098550.

దావా సమన్లు

మహారాజశ్రీ కనిగిరి సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం : 81/2020

బిట్వీన్
కందుకూరి సత్యనారాయణ ....వాది
మరియు
మంచికంటి వెంకట రంగసుబ్బారాయుడు ..ప్రతివాది

టు

ప్రతివాది :
మంచికంటి వెంకట రంగసుబ్బారాయుడు,
తండ్రి శ్రీనివాసరావు, వయస్సు 45 సం.లు
అడ్రస్సు : డోర్ నెం. 6-41, నక్కావారివీధి,
బేస్తవారిపేట గ్రామం, బేస్తవారిపేట మండలం,
ప్రకాశం జిల్లా.

పై దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. పై దావాకు సంబంధించి శ్రీ కోర్టు వారి తరపున మీకు అనేక సార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitute Service ద్వారా మీకు సమన్లు/ నోటీసు నిమిత్తం "ప్రజాశక్తి" ప్రకాశం జిల్లా ఎడిషన్ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు తే. 25-11-2025 కి వాయిదా వేసినారు. కావున మీరు తేది. 25-11-2025 ఉ. గం. 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపు గౌ. న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. మీరు హాజరు కానియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

// ఈ ప్రకటన శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము//

వాయిదా తేది : 25-11-2025.

సం/- షేక్ రబ్బాని,
వాది తరపున న్యాయవాది,
కనిగిరి, ప్రకాశంజిల్లా
సెల్ : 7386098550.

పేరు మార్పు / సవరణ

నేను కొప్పరపు లక్ష్మి సమీరాజ W/o కొప్పరపు లక్ష్మి నారాయణ, నివాసం: డోర్.నెం.5-87, జ్వాలమ్మగుడి, పెల్లేరురూరల్, ప్రకాశం జిల్లా.

ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు **కొప్పరపు లక్ష్మి సమీరాజ** అని నమోదు కాబడినది. ఇప్పుడు 10వ తరగతి మార్కుల జాబిత ప్రకారం పేరు మార్పు చేయగా **వి.ఎస్. సాయి సమీరాజ కె W/o కొప్పరపు లక్ష్మి నారాయణ** (V.S. Sai Sameeraja K, W/o Kopparapu Lakshmi Narayana) గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **వి.ఎస్. సాయి సమీరాజ కె** గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

Smt. MANNARU YASODAMMA MEMORIAL B. Ed. COLLEGE

(RECOGNISED BY N.C.T. E. AFFULIATED TO ANDHRA KESARI UNIVERSITY, ONGOLE) DARSI (MD), PRAKASAM DT. AP.523247 CONTACT NO:8688448674.
Mail: mannaruyasodammacollege@gmail.com website:www.mysdcollege.com

B.Ed. Admission Notification
For CATEGORY -A(Spot) & Category -B (Management)
and E.W.S. Quota Seats for the Year 2025-26.

Applications are invited from the eligible candidates of ED CET-2025 Qualified and Non EDCET Qualified candidates seeking admissions into B. Ed course for the academic year 2025-26. Applications can be obtained from the college office in person or by post at working hours. Filled in applications can along with original certificates and xerox copies should subbmit in the college office on or before 18-11-2025

Vacancy position: Category-B (Management quota) - 25 SEATS
Category-A (spot admissions). - 75 SEATS
EWS Quota - 10 seats

Secretary & Correspondent

పాస్‌పోర్టు పోయినది

బాపట్ల జిల్లా, చీరాల పట్టణం, బాబా రైస్ మిల్లు వద్ద రామాలయం వీధిలో ఉంటున్న అందె రఘు S/o కనక లింగేశ్వరరావుకు చెందిన G9056117 నెంబర్ గల పాస్ పోర్టు ది.06-11-2025 తేదీన జిరాక్స్ తీయించుటకు ఇంటి నుండి తహసిల్దార్ కార్యాలయము వెళ్ళు మార్గమధ్యంలో పోయినది. ఎంత వెతికినను కనిపించలేదు.దయచేసి ఎవరికైనా దొరికిన యెడల క్రింది మా చిరునామాకు గాని చీరాల ఒకటవ పట్టణ పోలీసు వారికి గాని తెలియ పరచవలసినదిగా ప్రార్థన.

ఇట్లు
అందె రఘు S/o కనక లింగేశ్వరరావు,
బాబా రైస్ మిల్లు వద్ద, రామాలయం వీధి,
డోర్ నెంబర్ 23-3-20,
చీరాల పట్టణం, బాపట్ల జిల్లా.
Cell : 9247749929.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 54/2024
IN
OS No : 404/2019

చుంచు వినీల ....DHR
వర్సెస్
కందిమళ్ళ రామాంజనేయులు .....JDR

To
కందిమళ్ళ రామాంజనేయులు
S/o నారాయణ స్వామి, హిందూ,
వయస్సు : 64 సంవత్సరాలు, బిజినెస్,
డోర్ నెంబర్ :7- 278/6/1, NA సుజాతనగర్,
ఒంగోలు-523002, ప్రకాశం జిల్లా

నోటీసు U/O21 రూల్ 22 CPC

పై తెలిపిన కోర్టు వారి ఎదుట పై తెలిపిన DHR పైతెలిపిన నంబరు EP మీద U/O21 రూల్ 54(1) CPC ప్రకారం EP షెడ్యూలు ఆస్తిని ఎందుకు జప్తు చేసి బాకీనివసూలు పరచు కొకూడదని తెలియపరచు నిమిత్తం మీకు కోర్టువారు నోటీసును ఆర్డర్ చేయిచూ తేది 26-11-2025కి వాయిదా వేసియున్నారు కావున ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణ లున్ననూ మీరు పై తెలిపిన కోర్టు వారి ఎదుట తేది 26-11-2025న ఉదయం గం.10.30 నిమిషాలకు హాజరు పడి ఆక్షేపణలు ఉన్నచో మనవి చేసుకొన వలెయను లేనియెడల మీ పరోక్షమందు ఈ EP ని తీర్మానించదరు అని తెలియ జేయుచున్నాము

షెడ్యూలు

ఐటమ్ నెంబర్-1: ప్రకాశం జిల్లా రిజిస్ట్రీ ఒంగోలు సబ్ రిజిస్ట్రీ ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపాలెం గ్రామ సర్వే నెంబరు 120/12 లోని య O.96 సెంట్లు కందిమళ్ళ రామాంజనేయులు హక్కు అనుభవదారుడు (JDR) కి హద్దులు

ఉత్తరం : వరవవాగు, **దక్షిణం :** కొప్పోలు హైమావతి భూమి, **తూర్పు :** నాయుడు వరాహ స్వామి భూమి, **పడమర :** కోటిలింగం భూమి

DHR విలువ రూ 2,00,000/-

ఐటమ్ నెంబర్ - 2 : ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ రిజిస్ట్రీ ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ఒంగోలు టౌను, సీతారాంపురం సర్వే నంబర్ 93/2 లోని య 1.36 సెంట్లు మెట్ట భూమి, కందిమళ్ళ రామాంజనేయులు హక్కు దారుడు (JDR)కి హద్దులు :

ఉత్తరం : పోకూరి రత్నకుమారి వగైరాల భూమి, **దక్షిణం :** కొణిజేటి సత్యనారాయణ వగైరాల భూమి, **పడమర :** దండు ఆంజనేయులు వగైరాల భూమి, **తూర్పు :** పోకూరి రత్నకుమారి వగైరాల భూమి

DHR విలువ రూ : 10.00.000/-

ఐటం నెంబర్ :3 ప్రకాశం జిల్లా రిజిస్ట్రీ ఒంగోలు సబ్ రిజిస్ట్రీ ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఒంగోలు టౌన్ సీతారాంపురం సర్వేనెంబర్ 76/1 య 1.09 సెంట్లు హక్కు దారుడు కందిమళ్ళ రామాంజ నేయులు (JDR) కి హద్దులు :

ఉత్తరం : మండవ బాలచంద్రమౌళి, దొడ్డా మస్తాన్ రావు వగైరాల భూమి, **దక్షిణం :** కందిమళ్ళశ్రీదేవి వగైరాల భూమి, **తూర్పు :** కటకం కొండలరావు భూమి, పడమర **:K.జోష్న భూమి**

DHR విలువ రూ : 10,00,000/-

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
గల్లా గాంధీ
DHR తరపు అడ్వకేట్,
ఒంగోలు

ఎనిమిదేళ్లుగా ఎదురుచూపులే..!

- ఎఫ్‌టిఇగా కన్వర్ట్ చేస్తే ప్రయోజనాలు
- ఇబ్బందులు పడుతున్న ఉపాధి హామీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది

ప్రజాశక్తి-పీసీపల్లి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఎనిమిదేళ్ల క్రితం చేరిన సిబ్బంది ఎఫ్‌టిఈ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ పథకంలో ఎస్‌ఆర్‌డిఎస్ నిబంధన ప్రకారం ఉపాధి హామీ పథకంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధుల్లో చేరిన వారికి మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన తర్వాత ఫిక్స్‌డ్ టెన్యూర్ ఎంప్లాయ్‌గా కన్వర్ట్ చేస్తారు. మూడు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి ఎఫ్‌టిఈలో చేయటం మూలంగా ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులకు వర్తించాల్సిన అన్ని రకాల నియమ నిబంధన వర్తిస్తాయి. అందులో భాగంగా ఉద్యోగాన్ని బట్టి వారి జీతాన్ని నిర్ణయించి ప్రతినెలా చెల్లిస్తారు. అదేవిధంగా ఈ ఎఫ్టీఈలోకి బదిలీ అయిన మరో రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తి అయిన తర్వాత సంవత్సరానికి ఒక ఇంక్రిమెంట్‌ను కూడా చెల్లిస్తుంది. ఉద్యోగస్తులకు ఇచ్చే జీతం కూడా మిగతా వారికి పెరిగినట్లు వీరికి పెరుగుతుంది. ప్రతినెలా మిగతా ఉద్యోగులకు జీతం చెల్లించిన రోజే వీరికి కూడా జీతం చెల్లిస్తారు. ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని రకాల సదుపాయాలు కూడా వీరికి వర్తిస్తాయి. వైద్య ఖర్చులకోసం వీరి దగ్గర నుండి ప్రతినెల కొంత జమచేస్తారు. వీటితోపాటు ప్రభుత్వం కూడా కొంత నిధిని జమ చేస్తుంది. ఉద్యోగి గాని కుటుంబ సభ్యులకు గానీ 18 సంవత్సరాలలోపు పిల్లలు గాని అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చేరితే సంవత్సరానికి వైద్య ఖర్చుల కోసం సుమారు మూడు లక్షలు వరకు చెల్లిస్తారు. సహజ మరణం జరిగినట్లయితే ఆ ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు అందజేస్తారు. మహిళ ఉద్యోగులకు సహజ కాన్పుల కోసం 25 వేల చెల్లిస్తారు. సిజేరియన్ ప్రసవాలకు మరి కొంత అదనంగా చెల్లిస్తారు. ఫోన్ బిల్లుల కోసం కొంత ఉద్యోగ వద్ద వసూలు చేసినప్పటికీ ప్రతినెల ఫోన్ బిల్లులు కూడా చెల్లిస్తారు. రవాణా భత్యం కూడా చెల్లిస్తారు. ఇలా చేయడం మూలంగా మూడు సంవత్సరాల తర్వాత అందరూ కాంట్రాక్ట్ ఉద్యోగులకు పెరిగిన విధంగా జీతాలు పెరగటంతో పాటు ఉద్యోగ భద్రత కూడా ఉంటుంది. కానీ 2017సంవత్సరం నాడు ఈ పథకంలో చేరిన వారికి జిల్లా మొత్తం మీద సుమారు 180 మందికి ఎఫ్టీఈలోకి బదిలీ చేయలేదు. దీంతో వీరు ఉద్యోగంలో చేరినప్పుడు ఉన్న రూ.15,865 జీతం మాత్రమే ఇప్పటికీ వస్తుంది. ఇంతవరకు ఒక ఇంక్రిమెంట్ కూడా ఇవ్వలేదు. ఈవిధంగా ఉపాధి హామీ పథకంలో ప్రకాశం జిల్లా మొత్తం మీద సుమారు 180 మంది ఎనిమిది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1800 మంది ఔట్సోర్సింగ్ ద్వారా చేరిన ఉపాధి హామీ పథకం సిబ్బంది ఇలానే ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఎఫ్‌టిఇగా కన్వర్ట్ చేయాలని సిబ్బంది కోరుతున్నారు.

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి స్వామి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి-మంత్రి

ప్రజాశక్తి-టంగుటూరు

అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో డీఆర్‌డీఏ వెలుగు జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ వెలుగు ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్, సబ్సిడీ రుణాలపై సమీక్షించారు. లబ్ధిదారులను గుర్తించి రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ఈ నెల చివరిలోపు మండలాల వారీగా రుణాల మంజూరు కార్యక్రమాన్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వెలుగు సిబ్బంది పనితీరును అధికారుల్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. బాధ్యతగా పనిచేయని సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-కొండపి : టెన్త్ పరీక్షా కేంద్రాలైన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం, శ్రీ చాణిక్య జూనియర్ కాలేజీలలో వసతులను డిసిఇబి సెక్రటరీ, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ మర్రిబోయిన శ్రీనివాసులు సోమవారం పరిశీలించారు. పాఠశాలలో వసతుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గవర్నమెంట్ హైస్కూల్లో ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని ఎంఈఓలకు సూచించారు. అనంతరం ఎమ్మార్సీ భవనాన్ని విజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు పి.రామారావు, ఎంఐఎస్ వెంకటేశ్వర్లురావు ఉన్నారు.

లింగగుంటలో గ్రామసభ

ప్రజాశక్తి-మద్దిపాడు

మాట్లాడుతున్న రాజేష్

మండల పరిధిలోని లింగంగుంట గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిసిఎల్ఆర్సి రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 2026-2027 సంవత్సరానికి సంబంధించి పనులను గుర్తింపు అంచనాలు తయారు ప్రక్రియ కోసం ఈ గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా నీటి సంరక్షణ పనులు, ఫారం పౌండ్స్, ఇంకుడు గుంతలు, చెరువు పూడిక తీత పనులు మొదలైనవి పనులను గుర్తించి వాటిని చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ధనుంజయ వర్మ, ఉపాధి హామీ జేఈ కిషోర్, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్యశాలలో సమస్యలు పరిష్కరించాలి

మంత్రి సత్యకుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత, అవసరమైన వైద్య సేవల విస్తరణ, పరికరాల లభ్యత వంటి ప్రజా ఆరోగ్య సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, కనిగిరి ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై సమగ్ర నివేదికను సమర్పించారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల సంఖ్యను తక్షణం పెంచాలని, అత్యవసర సేవల బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌కు నూతన భవనం కేటాయించినందుకు మంత్రికి ఎమ్మెల్యే ఉగ్ర కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం కనిగిరి పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు దోహదం చేయనుందని తెలియజేశారు. రోజూ జరిగే దయలసిస్ కంటే మరింత మందికి డయాలసిస్ సేవలు అందించే అవకాశం ఉంటుందని వివరించారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డితో పాటు గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఉన్నారు.

మంత్రికి సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

వైద్యశాలలో భోజన వసతి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, నిరాశ్రయులకు, మతిస్థిమితం లేని వృద్ధులకు ఆహారం అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి సోమవారం మా వంతు సేవ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, స్నేహహస్తం సభ్యులు మీరా మొహిద్దీన్, అక్బర్ వలి, గౌస్, కోటి, ఖాసీం పీరా తదితరులు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న షేక్ అబ్దుల్ గఫార్

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-కనిగిరి

మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సూచించారు. సోమవారం కనిగిరి పట్టణంలోని పాతూరు ప్రాంతంలో ప్రజలకు మెరుగైన విద్యుత్తు అందించేందుకు మంజూరైన ఎనిమిది లక్షల పనులు జరిగే ప్రక్రియలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి సదరు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరా, వీధి దీపాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు ఏఈ పవన్ కుమార్, కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి, లైన్ మాన్ జిలాని, జేఎల్ఎంలు మూర్తి, నాయక్, కౌన్సిలర్ దాసరి పద్మావతి, మురళి, టీడీపీ నాయకులు నాగ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు గత రెండు సంవత్సరాలుగా రావలసిన పాత బకాయిలను చెల్లించాలని సోమవారం నాడు పంచాయతీ కార్యదర్శి ఎన్.జగదీష్ బాబుకు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు టంగుటూరు రాము మాట్లాడుతూ 2022 నుంచి 2024 వరకు రెండు సంవత్సరాలుగా పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పాత బకాయిలు చెల్లించలేదన్నారు. గతంలో ఈ విషయంపై వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ అధికారులు స్పందించలేదని, పాత బకాయిలు వెంటనే కార్మికులకు చెల్లించాలని కోరారు. పెంచిన జీతాలు కూడా వెంటనే పెంచే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. 15 రోజుల లోపు కార్మికుల సమస్యల పరిష్కారం చేయకపోతే పోరాటానికి సిద్ధం కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. వీరి వెంట నక్క శ్రీనివాసరావు, శ్రీదేవి, ప్రమీల బాలయ్య, సుబ్రహ్మణ్యం, కీర్తన, ఆదిలక్ష్మీశివపార్వతి, తదితర పంచాయతీ కార్మికులు ఉన్నారు.

వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు రాము

ముండ్లపాడులో సంతకాల సేకరణ

ప్రజాశక్తి-సీఎస్‌పురం రూరల్ : వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా వైసీపీ చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం మండలంలోని సీఎస్‌పురం పంచాయతీలోని ముండ్లపాడు గ్రామంలో నిర్వహించారు. వైసిపి గ్రామ నాయకుడు పులి రామచంద్రారెడ్డి, వార్డు సభ్యుడు పులి మాల్యాద్రి రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి ప్రజల సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే విధంగా వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు మస్తాన్ వలి, తోట శ్రీను, ప్రత్తిపాటి బాల, రంగాచారి, కేతి మాలాద్రి, సందీబోయిన బాలయ్య ప్రత్తిపాటి శ్రీను, పులి రామిరెడ్డి, కటారి గురు ప్రసాద్, బుట్ రెడ్డి వెలుగొండ రెడ్డి, దర్శి వెంకట్రావు పాల్గొన్నారు.

సంతకాల సేకరణలో వైసీపీ నాయకులు

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

దొనకొండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామతీర్థం లో జరిగిన కార్తీక మాస వన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ కుమార్ పాల్గొన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో సుధీర్ కుమార్‌కు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా కార్తీక భోజనాలు ఐక్యతకు చిహ్నంగా నిలుస్తాయన్నారు. సుధీర్‌కు మార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, దొనకొండ మండల అధ్యక్షులు కాళ్ల హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శి కనమర్లపూడి లక్ష్మి, జనరల్ సెక్రటరీ ముప్పవరపు శ్రీనివాసరావు, సింగంశెట్టి మల్లి, సూర్య మోహన్, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శిద్దా సుధీర్ కుమార్

గొర్రెలు, మేకల పెంపకందారులకు రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - బాపట్ల

గొర్రెలు, మేకల పెంపకం దార్లకు రుణాలు వెంటనే ఇవ్వాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బుర్రి ఆంజనేయులు అన్నారు. జివాల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందించిన అనంతరం కలెక్టరేట్ వద్ద ఆయన మాట్లాడారు. మొంథా తుఫాను మేకలు, గొర్రెల పెంపకం దారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. ఎడతెరిపి లేని వర్షాల వల్ల జీవాలు రోగాల బారిన పడ్డాయని అన్నారు. మేకలు, గొర్రెల కాపరులకు రుణాలు ఇవ్వాలని కోరారు. అర్జీలు పెట్టుకుని కాలం గడుస్తున్నా బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదని అన్నారు. దీనిపై కలెక్టర్ దృష్టి సారించి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో పెంపకం దారుల నాయకులు గొర్ల వెంకటరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యలు రోజురోజుకీ తీవ్రం అవుతుందని అన్నారు. పెంపకం దారులకు తుఫాను వల్ల తీవ్ర నష్టాలు జరిగిందని అన్నారు. పికెసి పథకం ద్వారా రుణాలు ఇవ్వాల్సి ఉండగా బ్యాంకర్లు పదే పదే తిప్పుకుంటూ తీవ్రనిరాశకు గురిచేస్తున్నారని అన్నారు. ఒక బ్యాంకుపై మరో బ్యాంకు సాకులు చూపుతూ దాటేస్తూ రుణాలు మాత్రం మంజూరు చేయలేదని అన్నారు. గొర్రెలు, మేకల పెంపకం దారులకు బ్యాంకర్లు తక్షణం రుణాలు మంజూరు చేయకపోతే గొర్రెల మందతో బ్యాంకులను ముట్టడించాలని తీర్మానించారు. ఈ అంశంపై పశు సంవర్ధక శాఖ జెడిని కలిసి ఎఎ బ్యాంకుల్లో ఎవరెవరు రుణాల కోసం దరఖాస్తులు చేశారనే వివరాలతో కూడిన అర్జీలు అందజేశారు. అర్హులైన మేకలు, గొర్రెలు పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని లీడ్ బ్యాంకు మేనేజర్‌కు సిఫార్సు చేస్తానని జెడి హామీ ఇచ్చినట్లు తెలిపారు. జెడికి దరఖాస్తులు అందజేసిన వారిలో గొర్ల వెంకట్రావు, నాగరాజు, మసనం వెంకటేశ్వర్లు, ప్రకాశం, గవిని వెంకటరావు, గవిని కోటేశ్వరరావు, ఎల్లావుల శ్రీను, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పి కొండయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న పెంపకం దారులు

మంత్రులకు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం అవుట్ కట్స్‌లో శాశ్వత బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని లేదా రామ్ నగర్ సెంటర్ నుండి దామవారిపాలెం, కలకూరు రోడ్డు వరకు ఫ్లైఓవర్ నిర్మించి ప్రమాదాలు అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని మంత్రి పి నారాయణ, గొట్టిపాటి రవికుమార్‌ను సిపిఎం నాయకులు కోరారు. భవనాసి రిజర్వాయర్ త్వరతగతిన పూర్తి చేసి సాగు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. పట్టణంలో తాగునీటి పైపులైన్ కొరకు తీసిన గుంటలు పూడ్చాలని అన్నారు. రోడ్లను అభివృద్ధి చేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం పూర్తి చేసి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కోరారు. గత ప్రభుత్వం కాలంలో ఇచ్చిన కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, కె నాగేశ్వరావు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు

బ్రహ్మనాయుడుకు నివాళి

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని వేంపాడులో సిపిఎం నేత గంగినేని సత్యం, హైకోర్టు న్యాయవాది జివిఎల్ మూర్తి తండ్రి గంగినేని బ్రహ్మనాయుడు అనారోగ్యంతో మృతిచెందారు. బ్రహ్మనాయుడు మృతదేహానికి పలువురు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు మాట్లాడుతూ బ్రహ్మనాయుడు కుటుంబం సిపిఎంలో సభ్యులుగా, కార్యదర్శిగా ఉంటూ జివిఎల్ మూర్తి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘంలో పనిచేసి వారి కుటుంబం సిపిఎం సానుభూతిపరులుగా ఉన్నారని అన్నారు. బ్రహ్మనాయుడు మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జాల అంజయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, కాలం సుబ్బారావు, తాండవ రంగారావు, ఎల్లంపల్లి ఆంజనేయులు, తోట తిరుపతిరావు, బోడపాటి హనుమంతరావు, పంట ఏడుకొండలు, ఉప్పు నారాయణ, ఎర్రయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య పాల్గొన్నారు.

కౌలుదారులకు రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - బాపట్ల

కౌలు రైతులకు స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ డైరెక్షన్‌కు అనుగుణంగా పంట రుణాలు ఇవ్వాల్సి ఉందని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కౌలు రైతులతో కలిసి వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని అన్నారు. అర్హులైన కౌలు రైతులకు గతంలో ఎలాంటి బాకీలు లేకున్నా బ్యాంకు లావాదేవీలు సక్రమంగా ఉన్నప్పటికీ ఆ రైతులను అవమానిస్తున్నారని అన్నారు. భూ యజమాని కౌలు రైతుకు రుణం ఇవ్వడానికి అంగీకరించాలనే సాకు చూపుతున్నారని అన్నారు. కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వడానికే అంగీకరించని భూ యజమానులు రుణాల తీసుకోవడానికి అంగీకరిస్తారాని ప్రశ్నించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ పూనుకొని భూమి యజమానులతో సంబంధం లేకుండా కౌలు రైతులకు రుణాలు ఇప్పించాలని కోరారు. అత్యధిక మంది పేదలు ప్రవేటు వడ్డీవ్యాపారుల వద్ద పెట్టుబడి రుణాలు తీసుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందే రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.

నివేశన స్థలాలు ఇవ్వాలని నిరసన

ప్రజాశక్తి - బాపట్ల

అనాదిగా నివేశణ స్థలానికి నోచుకోని యానాదులకు వెంటనే శాశ్వత నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ నాయకుడు కె శరత్ ఆధ్వర్యంలో సూర్యలంక తీరం వెంట నివాసాలు ఉంటున్న యానాదులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ మండలంలోని అడవి పంచాయితీ పరిధిలోని సూర్యలంక తీర ప్రాంతంలో వందేళ్ళ నుండి సముద్ర జలాలను నమ్ముకుని వేట చేసుకుంటూ జీవనం సాగిస్తున్న యానాదులకు శాశ్వత నివేశన స్థలాలు లేవని అన్నారు. 20 కుటుంబాలు ఉపాధి లేక కొందరు పాచి పనులు, బిక్షాటన, బీచ్‌లో వ్యర్థాలు ఏరుకుని వాటిని అమ్ముతూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. నేటికి నివాస స్థలాలు లేక తీరప్రాంతంలో చిన్న చిన్న పూరి పాకలు ఏర్పాటు చేసుకొని పిల్లలు, వృద్ధులు ఇక్కడే కాలం గడుపుతున్నారని అన్నారు. వీరి సమస్యలపై స్పందించిన తహశీల్దారు షేక్ సలీమా వీరు నివాసాలు ఉంటున్న ప్రదేశానికి వచ్చి పరిశీలించి వెళ్లారు. అందరికీ అదే ప్రాంతంలో నివేశ స్థలాలు ఇస్తామని, ఇప్పుడు నివాసాలు అంటున్న స్థలాలు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారు. అనేక పర్యాయాలు ఈ సమస్యపై అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఆర్జీల ద్వారా విన్నవించుకున్నప్పటికి సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. పర్యాటకం పేరుతో ఈపాటికే ఉన్నచోట నుండి అధికారులు దౌర్జన్యంగా నాలుగుచోట్లకు మార్చారని అన్నారు. ఇప్పుడు ఉంటున్న ప్రదేశాన్ని పర్యాటక అభివృద్ధికి 25 ఎకరాలు ఇచ్చామంటూ తక్షణమే ఖాళీ చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. వారు నివాసం ఉంటున్న ప్రాంతంలోనే జీవనోపాధి దృష్ట్యా అక్కడే నివేశన స్థలాలు ఇచ్చి పక్కాగృహాలు నిర్మించాలని కోరూతూ వినతిపత్రంలో పేర్కొన్నట్లు శరత్ చెప్పారు. కార్యక్రమంలో శీను, నాగరాజు, కోటయ్య, మేరీ, ఏసమ్మ, చామంతమ్మ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న యానాదులు

వధూవరులను అభినందిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

వధూవరులకు 'గొట్టిపాటి' అభినందనలు

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని నక్కబొక్కలపాడులో శ్రీ సాయిబాబా ఆలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేల మందికి అన్నదానం చేశారు. గ్రామంలోని గుత్తా రోశయ్య, నాగరాజా దంపతుల కుమారుని వివాహం ఇటీవలే జరుగగా రిసెప్షన్ సందర్భంగా హాజరై నూతన వధూవరులు త్రివిక్రమ్, నవ్య, యామల వీర కోటేశ్వరరావు కుమార్తె వివాహం ఇటీవల జరుగగా వారి ఇంటికి వెళ్లి నూతన వధువు, కొత్తపాలెంలో చల్లగుండ్ల వెంకటస్వామి కుమారుడు వివాహం ఇటీవలే జరగగా వారి ఇంటికెళ్లి నూతన వధూవరులు హరితలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట క్లస్టర్ ఇంచార్జ్ మల్లీనీడి గోవిందరావు, సహకార సంఘాల అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, నీటి సంఘం అధ్యక్షులు పోయి పేరయ్య, టిడిపి మండల అధ్యక్షులు ధూళిపాల హనుమంతరావు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రత్తిపాటి సురేష్, మాలపాటి పోతురాజు, దర్శి రామస్వామి, మాజీ సర్పంచ్ గొట్టిపాటి శంకర్ పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు

- వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శికి వినతి
- సానుకూల హామీ ఇచ్చిన ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

నల్లబర్లీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అత్యవసరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ వినతి పత్రం అందజేశారు. సచివాలయంలో ఆయనను కలిశారు. నల్లబర్లీ రైతులు ఎదుర్కొంటున్న అత్యవసర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నల్లబర్లీ కొనుగోలు పెండింగ్ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల వద్ద పెద్ద మొత్తంలో నిల్వ ఉన్న నల్లబర్లి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తడిసిపోవడం, సేకరణలో ఆలస్యం కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలో సేకరించిన పొగాకు బకాయిలు రూ.కోట్లలో పెండింగ్ ఉండడంతో రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని తెలిపారు. రైతుల జీవనోపాధి దెబ్బతింటోందని అన్నారు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

అదనపు సేకరణకు అనుమతివ్వండి

ఈ సీజన్‌లో బర్లీ సాగు నిషేధించినప్పటికీ రైతుల వద్ద ఈపాటికే ఉన్న పంట ప్రభుత్వం నిర్దేశించిన పరిమితికి మించి సేకరించేందుకు అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉందని వివరించారు. కల్లాల్లో, పంట పొలాల్లోని పొగాకు పాడైపోకుండా కొనుగోలు చేసి రైతులను రక్షించాలని కోరారు. ఉద్యోగుల జీతాలు, గోదాం అద్దెలపై మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ప్రక్రియలో పాల్గొన్న ఉద్యోగుల జీతాలు, గోదాంల అద్దెలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, ఈ కారణంగా వ్యవస్థ స్తంభించిపోతుందని వివరించారు. వెంటనే చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ అన్ని అంశాలపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అదనపు కొనుగోలు, బకాయిలు విడుదల, జీతాలు, అద్దెల చెల్లింపులపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే ఏలూరి

భేటీ అనంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ కొనుగోలు చేశామని అన్నారు. రైతుల వద్ద మిగిలిన పంట మొత్తాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతు ముఖంలో చిరునవ్వు నిలవడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ భేటీలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.

చర్చిస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అత్యవసర చికిత్సకై ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆరోగ్య రక్షణలో సిఎం సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మండలంలోని వలపర్లకు చెందిన యలగా అంజమ్మ అత్యవసర వైద్య చికిత్స కోసం మంజూరైన రూ.1.40 లక్షలకు సంబంధించిన ఎల్‌ఒసిని సోమవారం అందజేశారు.

19న విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు 19న బుధవారం జరుగుతుందని డిఇఇ ఎన్ సురేష్ బాబు తెలిపారు. స్థానిక సంతబజారులోని శ్రీరామ శాస్త్రి కళ్యాణ మండపంలో నిర్వహించే సదస్సుకు సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎన్ విక్టర్ ఇమ్మానియేల్, ఫోరం సభ్యులు, బాపట్ల ఎస్ఇ ఎ ఆంజనేయులు, బాపట్ల ఇఇ జి భాస్కరరావు పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు హాజరై సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

జిజిహెచ్‌కు రోగుల తాకిడి

- పెరిగిన ఒపి
- ఎన్టీఆర్ వైద్యసేవలు నిలిచిపోవటమే కారణం
- మెరుగైన వైద్యసేవలందిస్తున్న వైద్యులు
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు

ఒంగోలు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల

ఒపి కోసం బారులు తీరిన రోగులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు రోగుల తాకిడి పెరిగింది గత వారంలో ఎన్‌టిఆర్ వైద్యసేవలు నిలిచివేయటమే ఇందుకు కారణం. రోజువారీ అవుట్ పేషెంట్ల సంఖ్యతో పోల్చుకుంటే 50-60 శాతం ఓపి పెరుగుతోంది. వస్తున్న రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యులు కృషి చేస్తున్నారు. జిజిహెచ్‌లో అందుతున్న వైద్య సేవల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు వివిధ ప్రాంతాల నుంచి రోగులు వైద్య సేవల కోసం నిత్యం వస్తున్నారు. ఇటీవల కాలంలో ఎన్టీఆర్ వైద్యసేవలు నిలిచిపోవటంలో ప్రైవేట్, కార్పొరేట్ వైద్యశాలలు ప్రజలకు వైద్యం అందించేందుకు నిరాకరించాయి. దీంతో ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు ప్రజలు క్యూ కట్టారు. ఆయా ఆసుపత్రులకు వస్తున్న తాకిడి దృష్ట్యా సూపరింటెండెంట్లు వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టారు. మెరుగైన వైద్యసేవలతో పాటు రోగులతో వస్తున్న సహాయకులకు ఆహారం, ఇతర సదుపాయాలు అందిస్తున్నారు.

జిజిహెచ్‌లో పెరిగిన ఓపి

ఒంగోలు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో అవుట్ పేషెంట్ల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోంది. గతంలో 700-900 వరకు ఓపి నమోదవుతుండగా, ప్రస్తుతం 1500- 2000 వరకు ఓపి నమోదవుతోంది. వస్తున్న ఓపికి అనుగుణంగా మందులను సైతం అందించేందుకు ఏర్పాట్లు చేశారు. సాధారణ ఓపితో పాటు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో అభా రిజిస్ట్రేషన్లు కూడా 1000- 1500 వరకు పెరిగాయి. అభా కార్డు పొందితే దేశంలోని ఏ హాస్పిటల్‌లోనైనా వైద్యం పొందటానికి అవకాశం ఉంది. దీంతో పాటు రోగి వ్యాధి, గతంలో పొందిన చికిత్సలు, ఇతర పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుంది.

కార్డియాలజీకి పెరిగిన తాకిడి

ఒంగోలు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలోని గుండె సంబంధిత వ్యాధుల విభాగానికి రోగుల తాకిడి పెరుగుతోంది. వారానికి రెండు రోజులు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా 150-200 మంది రోగులు హాజరవుతున్నారు. అదేవిధంగా జిజిహెచ్‌లో క్యాథ్‌ల్యాబ్ ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 309 మందికి గుండె సంబంధిత వ్యాధులకు శస్త్ర చికిత్స నిర్వహించారు. ఇందులో పలు అరుదైన శస్త్ర చికిత్సలు ఉండటం గమనార్హం.

మెరుగైన కార్డియాలజీ సేవలు

డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్, జిజిహెచ్

ప్రజలకు మెరుగైన గుండె సంబంధిత చికిత్స అందించేందుకు కృషి చేస్తున్నాం. ఇటీవల ఎన్‌టిఆర్ వైద్యసేవలు నిలిచి పోవటంతో జిజిహెచ్‌కు వస్తున్న రోగుల సంఖ్య పెరిగింది. ఒంగోలు జిజిహెచ్‌లో క్యాథ్ ల్యాబ్ ప్రారంభించనప్పటి నుంచి 309 మందికి సర్జరీలు నిర్వహించాం. ఇందులో అరుదైన సర్జరీలు కూడా ఉన్నాయి. క్యాథ్ ల్యాబ్‌లో వందలాది మందికి ఇసిజి, ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నాం. గుండె సంబంధిత వ్యాధుల విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహేష్, ఇతర వైద్య సిబ్బంది సహకరిస్తున్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

బాధ్యతగా పనిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అధికారులు చిత్తశుద్ధి, బాధ్యతగా పనిచేయాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గవర్నర్ జిల్లా పర్యటనను ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ ఎస్‌హాల్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి వద్ద నుంచి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కరోజు పర్యటన నిమిత్తం రాష్ట్ర గవర్నర్ ఆదివారం జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. గవర్నర్ పర్యటన ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. జిల్లా స్థాయి అధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకూ అందరూ ఐడి కార్డులు ధరించాలన్నారు. .గుర్తింపు కార్డు)ఐడి కార్డు ఉండడం వల్ల అధికారులను గుర్తిస్తారని తెలిపారు. పని దినాలలో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు జిల్లా కలెక్టరేట్‌లో విజిటింగ్ అవర్స్ ఉంటుందన్నారు. ఆ సమయంలో ప్రజలు లేదా అధికారులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వారి సమస్యలు తెలుపు కోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఎఒ మల్లికార్జునరావు, గృహ నిర్మాణ సంస్థ పీడీ వెంకటేశ్వర రావు, బాపట్ల ఆర్‌డిఒ పి.గ్లోరియా డ్వామా పీడీ విజయలక్ష్మి, డిఎంహెచ్ఎ డాక్టర్ విజయమ్మ,జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ పీడీ రాధామాధవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీలా, జిల్లా మార్కుఫెడ్ డిఎమ్ కరుణశ్రీ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, అధికారులుపాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జేసీ గోపాలకృష్ణ

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరల ప్రకటన పై రూపొందించిన వాల్ పోస్టర్‌ను పిజిఆర్ఎస్ హాలులో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిచిన ఓబులేసు, మార్కెటింగ్ శాఖ ఏడీ వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ జేడీ శ్రీనివాస రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్థసారధి, కళావతి, మార్క్ ఫెడ్ డిఎమ్ హరికృష్ణ పాల్గొన్నారు.

హెల్త్ కార్డుల జారీకి చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందికి హెల్త్ కార్డుల జారీ ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె. వెంకట్రావు, సిహెచ్. ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్‌కుమార్‌ను కోరినట్లు వారు పేర్కొన్నారు. ఈ పాటికే జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులను సమాచారం కోసం డిఇఒ ఆదేశించారన్నారు. మొత్తం 598 మంది ఎయిడెడ్ ఉద్యోగుల పూర్తి వివరాలను మండల స్థాయిలో సేకరించి, ఎక్సెల్ షీట్‌లో నమోదు చేసి అత్యవసరంగా జిల్లా కార్యాలయానికి పంపాలని సూచించారని వివరించారు. ఎయిడెడ్ పాఠశాలలలో పనిచేసే సిబ్బంది అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న హెల్త్‌కార్డుల సమస్యను పరిష్కరించే దిశగా డిఇఒ చర్యలు తీసుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మండల అధికారులు వెంటనే డేటా నమోదు పూర్తి చేసి కార్డులు మంజూరునకు తోడ్పడాలని వారు కోరారు.

నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

వైసిపి కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి శ్రేణుల నిరసన

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

హిందూపురంలో వైసిపి కార్యాలయంపై టిడిపి అనుచరులు చేసిన దాడి ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని వైసిపి నాయకులు విమర్శించారు. ఆ ఘటనకు నిరసనగా ఒంగోలులో వైసిపి శ్రేణులు సోమవారం నిరసన తెలిపారు. వైసిపి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరు రవిబాబు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద నుంచి కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ బొమ్మ వద్దకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చుండూరు రవిబాబు మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే బాలకష్ణ స్థానికేతరుడు అన్న వ్యాఖ్యలకే టిడిపి గుండాలు వైసిపి కార్యాలయంలోకి చొచ్చుకెళ్లి ఫర్నీచర్ ధ్వంసం చేయడం, అక్కడున్న సిబ్బందిపై విచక్షణా రహితంగా దాడి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే తలవొంపు అని పేర్కొన్నారు. రాజకీయంగా ప్రత్యక్షంగా ఎదుర్కొలేక పార్టీ కార్యాలయంపై దాడి చేసి విధ్వంసం సష్టించడం పాశవిక చర్యగా విమర్శించారు. కార్యాలయంలోని దేవుడి చిత్రాలుతో పాటు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలు కూడా ధ్వంసం చేయడం టిడిపి గుండాలు పైశాచిక చర్యకు పరాకాష్ట అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థలను పక్కనబెట్టి రాజకీయ ప్రతీకారాలకు పాల్పడుతుందని విమర్శించారు. చేశారు. హిందూపురంలో దాడి పోలీసుల సమక్షంలో జరిగినా, చర్యలు తీసుకోలేదన్నారు. వైసిపి కార్యకర్తలపైనే కేసులు పెట్టడం చూస్తుంటే రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పచ్చ ముసుగులో మునిగి పోతున్నట్లు ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ధ్వజమెత్తారు. 18 నెలలు కాలంలో కూటమి ప్రభుత్వంపై వచ్చిన ప్రజా వ్యతిరేకతను తట్టుకోలేక, ప్రజా సమస్యలను పక్క దారి పట్టించేందుకు, ప్రజా సమస్యలకు సమాధానం చెప్పలేక టీడీపీ ప్రభుత్వం దాడులు, కేసులు, బెదిరింపుల రాజకీయం చేస్తుందని దుయ్యబట్టారు. ఈ ఆ కార్యక్రమంలో వైసిపి నగర కార్యదర్శి కటారి శంకర్, రాష్ట్ర కార్యదర్శి కెవి. రమణ రెడ్డి, వై.వెంకటేశ్వరరావు, సంతనుతలపాడు ఎంపిపి దుంపా రవణమ్మ, వైసిపి సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, భూమిరెడ్డి రమణమ్మ, కొత్తపట్నం ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, దుంపా చెంచురెడ్డి, కిష్టపాటి శేఖర్ రెడ్డి, దుంపా యలమందరెడ్డి, వడ్లమూడి వాణి, మేరీ, పేరం ప్రసన్న, దేవా, వేముల శ్రీకాంత్, పులుసు సురేష్, కరుణాకర్, ముల్లంగి రవీంద్ర రెడ్డి, పల్నాటి రవీందర్ రెడ్డి, బత్తుల ప్రమీల, కూనం గౌతమ్, పెట్లూరి ప్రసాద్, కోటిరెడ్డి, వెంకయ్య నాయుడు, పోలవరపు శ్రీమన్నారాయణ, టి.మాధవి, గోవిందమ్మ,సన్నీ, జాషువ పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై ఉపాధ్యాయులకు అవగాహన ఉండాలి : జడ్జి

ప్రజాశక్తి- సంతనూతలపాడు

చిన్నారులపై లైంగిక దాడులు బంధువులు, పరిచయస్తుల వల్ల జరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలిపారు.సంతనూతలపాడు మండలం మైనంపాడు ప్రభుత్వ డైట్ కళాశాలలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు కనీస చట్టపరమైన జ్ఞానాన్ని అందించే బాధ్యత ఉపాధ్యాయులదే నని గుర్తుచేశారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా పోక్సో నేరాలకు ప్పాడితే వారికి 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష విధిస్తారని హెచ్చరించారు. మద్యపానం, ధూమపానం లాంటి చెడు వ్యసనాలు ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితిని దెబ్బతీస్తాయని, ఉపాధ్యాయ వత్తిలో ఉన్నవారు ఇలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సామా సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి శిక్షణ అందిస్తూ, మంచి ఉపాధ్యాయులను సమాజానికి అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు అడిగిన న్యాయపరమైన ప్రశ్నలను న్యాయమూర్తి షరీఫ్ నివత్తి చేశారు. అనంతరం న్యాయమూర్తిని ప్రిన్సిపల్, అధ్యాపకులు సత్కరించారు, ఈ కార్యక్రమం లోఅధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

21న మండల సమావేశం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఒంగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 21 నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె. రాజశేఖర్ రావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

మాట్లాడుతున్న హోమియో డాక్టర్ చంద్రశేఖర్

నెలల తక్కువ బిడ్డలను సంరక్షించాలి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పుటూరు పంచాయతీ వద్ద హెూమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ ప్రపంచ అకాల జనన దినోత్సవం (వరల్డ్ ప్రీమెచ్యూరిటీ డే) సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 నెలల్లోపు పుట్టే పిల్లలని ప్రీ మెచ్యూర్ బేబీస్ అంటారని అన్నారు. అటువంటి పిల్లల్లో అనేక రకాల ఇన్ఫెక్షన్లు, మెదడు, గుండె, ఊపిరితిత్తులు, చెవి, కన్ను, ఇతర అవయవ లోపాలు ఉంటాయని అన్నారు. కాబట్టి పుట్టిన తర్వాత వారి పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని సూచించారు. సరైన పోషణ, ఆరోగ్య పరిరక్షణ అందించాలని చెప్పారు. అంతే కాకుండా ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు నెలలు నిండకుండానే పడుతున్నారని అన్నారు. అటువంటి జననాలు నియంత్రించడం కోసం గర్భిణీ స్త్రీ గర్భం దాల్చినప్పటి నుంచి శిశువుకు జన్మనిచ్చేంత వరకు వైద్యున్ని సంప్రదించి జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. చక్కని పోషకాహారంతో పాటు, యోగ, వక్తిగత పరిశుభ్రత పాటించాలని, మానసిక ఒత్తిళ్ల నుంచి దూరంగా ఉండాలని సూచించారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాజ్యాంగ ఆమోద సభ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - రేపల్లె

నవంబర్ 26న విసికె పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం దగ్గర రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ జరుగుతుందని సభ నిర్వహణ కమిటీ చైర్మన్ అందె శ్యామ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఆవిష్కరించారు. విభిన్న జాతులు, కులాలు, మతాలు వున్న భారత దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని ఎన్నో ప్రయాసలకు ఓర్చి డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగం అందించారని అన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభలో భారత రాజ్యాంగం ఆమోదం పొందిందని విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌జె విద్యాసాగర్ పేర్కొన్నారు. అంబేడ్కర్ కృషికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు వేలాదిగా విచ్చేసి సభ జయప్రదం చెయాలని కోరారు. బండికోళ్ల జాన్ రత్నబాబు, చందోలు సురేష్, వాగోలు రమేష్ బాబు, జ్యోతుల రమేష్ బాబు, చెరుకూరి లక్ష్మణ్, గురిందపల్లి అనిల్ తదితరులు కరపత్రం ఆవిష్కరణలో పాల్గొన్నారు.

విద్యుత్ మోటారు బహూకరిస్తున్న దృశ్యం

విద్యుత్ మోటారు బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలో సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామికి దామవారిపాలెం భక్తులు రూ.21వేల విలువైన విద్యుత్ మోటర్ దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు చుండూరు మురళి సుధాకరరావు, బత్తుల చంద్రశేఖర్, అర్చకులు శ్రీరామమూర్తి ద్వారా అందించారు.

సబ్‌లీజుతో ప్రభుత్వ ఆదాయానికి గండి

- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- బహిరంగ వేలం నిర్వహిస్తే రెవెన్యూకు లాభం

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లు ప్రధాన వీధిలో ఎంతో విలువైన గ్రామచావిడి భవనం కబ్జాకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. ప్రధాన వీధిలో ఎంతో విలువైన ఈ స్థలం, భవనం ఒక క్షవరం షాపు, మరో పొగాకు దుకాణం ఇరువురు నిర్వహిస్తూ అతి తక్కువ అద్దె రెవెన్యూ ఖాతాలో గత కొన్నేళ్లుగా జమ చేస్తున్నారు. ఆ ప్రాంతంలోని భవనంలలో ఒక్కొక్క గదికి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు భవన యజమానులకు అద్దెలు చెల్లిస్తున్నారు. వ్యాపార కేంద్రమైన ప్రాంతంలో రెవెన్యూ పరిధిలోని గ్రామచావిడిలో రెండు గదులు ఉన్నాయి. ఆ భవనంపైన రెండు గదులు ఉన్నాయి. ఒక్కో గదికి అద్దెకు ఉంటున్న వ్యక్తులు ఇరువురు కింద గదులకు ఒక్కొక్క గదికి నెలకు రూ.700 మాత్రమే గత చెల్లిస్తున్నారు. గతంలో నామమాత్రంగా చెల్లించిన సందర్భాలు వున్నాయి. ఈ విషయమై రెవిన్యూ అధికారుల దృష్టికి పలుసార్లు తీసుకెళ్లినా దానిపై తగిన చర్యలు తీసుకోలేదు. నెలకు ఒక్కొక్క గదికి రూ.20వేల నుంచి రూ.25వేలకు పైన అద్దె వచ్చే గదులకు అతి తక్కువగా రూ.700 మాత్రమే తీసుకోవటంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ఆదాయం వచ్చే గ్రామ చావడి భవనాలు బహిరంగ వేలం నిర్వహించి ఆదాయం ఎక్కువ వచ్చేలా చూడాలని కోరుతున్నారు. వేలం నిర్వహిస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ప్రజలు చెబుతున్నారు. గతంలో అద్దెకు తీసుకున్న నిర్వాహకులు వేరే వ్యక్తులకు అద్దెకు ఇచ్చి అధిక మొత్తంలో అద్దె రూపంలో లబ్ది పొందుతున్నారు. రెవెన్యూ శాఖకు అతి తక్కువ అద్దె చెల్లిస్తూ ప్రతి నెల వారు అధిక వసూలు చేయటం ఏమిటని ప్రజలు అంటున్నారు. రెవెన్యూ పరిధిలోకి తీసుకుని ప్రతి రెండడేళ్లకు ఒకసారి బహిరంగ వేలం నిర్వహించాలని కోరుతున్నారు. బహిరంగ వేలంలో రెండు గదులకు నెలకు కనీసం రూ.40వేల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ముందస్తు డిపాజిట్ చెల్లిస్తారని తెలిపారు. రెవెన్యూ అధికారులను ఈ విషయమై అడగగా తమ దృష్టికి వచ్చిందని స్థానిక విఆర్‌ఒలు తెలిపారు. తహశీల్దారు, ఉన్నత అధికారులతో చర్చించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, బహిరంగ వేలం నిర్వహించి ఆదాయం వచ్చేలా చూస్తామని 'ప్రజాశక్తి'కి తెలిపారు.

ఇంకొల్లు జెండా చెట్టు వీధిలోని గ్రామ చావడి

సహకార బ్యాంకు ఆధ్వర్యంలో కళాజాత

ప్రజాశక్తి - సంతమాగులూరు

టెక్నాలజీ పెరిగే కొద్దీ నేరాలు కూడా పెరుగుతున్నాయని, వాటి పట్ల పూర్తిగా అప్రమత్తతో వ్యవహరించాలని సంతమాగులూరు సొసైటీ బ్యాంకు మేనేజర్ ఉమా అన్నారు. మండలంలోని కొమ్మాలపాడు సొసైటీ పరిధిలోని మక్కెనవారి పాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు సైబర్ నేరాలు, లోన్ యాప్ ద్వారా కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. పిల్లల తల్లిదండ్రులకు బ్యాంకు ఖాతాల ఉపయోగాలు, పొదుపు, రుణాలు, డిపాజిట్లు వంటి అనేక అంశాలపై అవగాహన కల్పించారు. వి రాజారామ్ కళాజాత బృందం ద్వారా నిర్వహించిన జాతాలో సూపర్ వైజర్ ఏడుకొండలు నాయక్, సొసైటీ ప్రెసిడెంట్ కోయ నరసింహారావు, సీఈఓ సునీల్ కుమార్, పాఠశాల హెచ్‌ఎం షేక్ ఖాసిం సైదులు, కోయ శివకోటి పాల్గొన్నారు.

ఇంకొల్లులో పాటలు ఆలపిస్తున్న కళాకారులు

ఇంకొల్లు : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకు అందించే సేవలపై కళాజాత సోమవారం నిర్వహించారు. సహకార బ్యాంకు అందించే ధన వృద్ధి డిపాజిట్ పథకం, బంగారంపై రుణాలు, రైతులకు వ్యవసాయ రుణాలు తదితర అంశాలపై ఎడవల్లి చిరంజీవి కళాబృందం పాటలు, కథల రూపంలో వివరించారు. కార్యక్రమంలో సహకార కేంద్ర బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ విజయ కుమారి, సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్‌లో సమస్యల తిష్ట

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం పేద విద్యార్థులకు రూ.లక్షలు వెచ్చించి వసతి గృహాలు నిర్వహిస్తుండగా దానిని నిర్వహించాల్సిన వార్డెన్‌ల అలసత్వంతో సమస్యలు తిష్ట వేస్తున్నాయి. స్థానిక బీసీ బాలుర వసతి గృహం మరింత అధ్వానంగా ఉంది. భట్టిప్రోలు టిఎం రావు ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన ఈ వసతి గృహంలో పాఠశాల యాజమాన్యం అద్దె ప్రాతిపదికన భవనాలు, మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ నిర్వహణ లోపం కారణంగా సమస్యలు నెలకొన్నాయి. విద్యార్థులకు మంజూరు చేసిన దుప్పట్లు సైతం పూర్తిస్థాయిలో ఇప్పటి వరకు విద్యార్థులకు అందించలేదు. వార్డెన్ మూడు రోజులకు ఒకసారి వసతి గృహానికి వచ్చి వెళ్ళిపోతూ ఉంటారు. ఆయనకు అమృతలూరు హాస్టల్‌లో కూడా ఇన్చార్జి బాధ్యతలు ఉండటంతో ఎక్కడ ఉంటున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలా ఉండగా ఈ వసతి గృహంలో 30మంది విద్యార్థులు నమోదు చేసుకుని వారికి నిత్యం భోజన వసతి కల్పిస్తున్నట్లు సరుకులు నమోదు చేసుకుంటూ ఉంటారు. కానీ వాస్తవంగా ప్రతిరోజు 18, 20 మందికి మించి ఈ వసతి గృహంలో విద్యార్థులు భోజనాలు చేసే పరిస్థితి లేదు. భట్టిప్రోలు పరిసర ప్రాంతాల విద్యార్థులు ప్రతిరోజు ఉదయం పాఠశాలకు రాగానే వారి హాజరు నమోదు చేసి వేలిముద్రలు సేకరించి నిత్యవసర సరుకులను కేటాయించుకుంటారు. ఈ వసతి గృహం పాఠశాలల్లో ఉండటంతో ఎవరైనా ఉన్నతాధికారులు పరిశీలనకు వస్తే ఆ సమయంలో పాఠశాల్లోని పలువురు విద్యార్థులను వసతి గృహానికి పిలిపించి లెక్క చూపిస్తున్నట్లు సమాచారం. అభివృద్ధి చెందాల్సిన వసతి గృహం కునారిల్లుతుందని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి వసతి గృహంలో నెలకొన్న సమస్యలతో పాటు అలసత్వం వహిస్తున్న వార్డెన్‌పై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు.

బీసీ హాస్టల్లో వంటశాల

మాట్లాడుతున్న వ్యవసాయ, రెవెన్యూ అధికారులు

త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలులో ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చసిన వరి పంట కొనుగోలుకు ఐదు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎఒ బ్రహ్మారెడ్డి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా తహశీల్దారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ వరి పంట కొనుగోళ్ల గురించి దిశా నిర్దేశం చేశారు. వరి కోతలు ప్రారంభానికి సిద్ధమైన దృష్ట్యా సంబంధిత అధికారులు అందరూ సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా గిట్టుబాటు ధరకు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. ఎఒ బి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పంట కోతకు వచ్చిన రైతులు ధాన్యాన్ని బాగా ఎండ పెట్టుకోవటం ద్వారా ధాన్యంలో తేమశాతం నిర్దిష్ట స్థాయికి తీసుకురావచ్చని తెలిపారు. అప్పుడే పంట కొనుగోలు సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తవని వివరించారు. ప్రతీ రైతు నిర్ణీత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. విఎఎలకు సూచనలు చేశారు. మండలంలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్పర్లతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని విఎఎలు, విఆర్‌ఒలకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దారు శాంతాలక్ష్మి పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని కొల్లూరు సెంటర్లో రైతు సేవ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసన సభ్యులు నక్క ఆనందబాబు మంగళవారం ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఖరీఫ్ సీజన్ 2025- 26 సందర్భంగా సివిల్ సప్లై, జిడిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్‌పి ప్రకారం ధాన్యం కొనుగోలు జరిగేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.



మాట్లాడుతున్న డాక్టర్ యు దేవపాలన

ఊరికి వెలుగు దిక్సూచి గ్రంథాలయం

ప్రజాశక్తి - అద్దంకి

గ్రంథాలయం వారోత్సవాలు 4వ రోజు కవి సమ్మేళనం, రచయితల సందేశాలు సృజన సాహిత్య వేదిక టీం గాడేపల్లి దివాకరదత్తు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యు దేవపాలన మాట్లాడుతూ ఊరికి వెలుగునిచ్చేది, చరిత్ర తెలియజేసే దిక్సూచి వంటిది గ్రంథాలయమేనని అన్నారు. అక్షరానికి అనుసంధానమైనదే గ్రంథాలయం అన్నారు. శతావధాని నారాయణ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గ్రంథాల చరిత్ర ఆధారాలతో ఈ టెక్నాలజీ అభివృద్ధి చెందినదని అన్నారు. పుస్తకపఠన అభిరుచి లక్ష సాధనకు ఏకైక ఆయుధమని అన్నారు. సాహిత్య అభిమానులు సముచిత రీతిలో ప్రోగ్రాం ఆర్గనైజర్ మన్నం త్రిమూర్తులు సత్కరించినారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని సిహెచ్‌విఎల్ వసుంధర దేవి, అన్నమనేని వెంకట్రావు, చుండూరు సుగుణరావు, వారణాసి రఘురాంశర్మ, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శ్రీమన్నారాయణ, తాళ్లూరు బాబురావు, భువనేశ్వరి, వీరస్వామి పాల్గొన్నారు.

భటప్రోలు : తెలుగు భాష సంస్కృతీ, సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని అద్దేపల్లి హెచ్‌ఈ పాఠశాల హెచ్‌ఎం రమా కుమారి సూచించారు. స్థానిక మాటూరు గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 4వ రోజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అనే నినాదం ప్రతి తెలుగు వారు ఆచరించి పాటించాలని అన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కలపాల సుభాష్ చంద్రబోస్ ఉన్నారు.

ప్రజాశక్తి
మంగళవారం 18 నవంబర్ 2025

తహశీల్దారు రవికుమార్

పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక తహశీల్దారు కార్యాలయం నందు విఆర్ఒల సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలు వెంటనే పరిష్కరించాలని తహశీల్దారు రవి కుమార్ చెప్పారు. రైతులకు సంబంధించి పంట నష్టం నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో విఆర్ఒలు సత్యం, శేషుబాబు, రవి, గంగాధర్ పాల్గొన్నారు.

ప్రజావిజ్ఞప్తుల్లో పాల్గొన్న పంగులూరు అధికారులు

పంగులూరు : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఐదు అర్జీలు వచ్చినట్లు తహశీల్దారు పి సింగారావు తెలిపారు. వీటిలో భూమి కొలతల సమస్యపై మూడు, జనన ధృవీకరణ కోసం రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజలు ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరై సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సంబంధించి ఒకే ఒక అర్జీ వచ్చినట్లు తహశీల్దారు శ్రీనివాసరావు తెలిపారు. గొల్లపాలెం రోడ్డులో మురుగు నీటి కాలువపై పైపులైన్‌కు సంబంధించి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి శ్రీనివాసరావు, పిఆర్ జెఇ ఆనంద్, వెలుగు ఏపిఎం అనురాధ, ఎఎన్ మేరమ్మ, ఎంఈఓ ఎ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కవులను సన్మానిస్తున్న కళాంజలి ప్రతినిధులు

అలరించిన కవి సమ్మేళనం

ప్రజాశక్తి - చీరాల

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ముంతావారి సెంటర్‌లోని గ్రంథాలయంలో కవి సమ్మేళనం సోమవారం నిర్వహించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాంజలి అధ్యక్షులు కోడూరి ఏకాంబరేశ్వర బాబుతో పాటు కవులను ఘనంగా సత్కరించారు. డాక్టర్ బీరం సుందరరావు, వడలి రాధాకృష్ణ, వై హేమ సుందరరావు, ఎల్ వెంకటరావు, ఖాసీం, రూపాదేవి, ద్రాక్షాయని, కృష్ణ చైతన్య, కర్ర సుబ్బారావు, ప్రజాగాయకుడు షరీఫ్, లైబ్రేరియన్ అంగలకుదుటి ప్రసాద్, ఎస్ సుబ్బరామయ్య, హరిప్రసాద్, మునీరుల్లాఖాన్ పాల్గొన్నారు.

కొల్లూరులో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కొల్లూరు : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ వారికి నచ్చిన దేశభక్తి గీతాలు అనే అంశంపై పోటీలు గ్రంథాలయ అధికారి వై రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు టి వెంకట గోపయ్య, వి మౌనిక న్యాయ నిర్ణేతలుగా ఉన్నారు.

ప్రాణాలు పోతేగాని పట్టించుకోరా...!

- పట్టణంలో వీధి కుక్కల స్వైర విహారం
- విఠల్ నగర్‌లో ఓ చిన్నారిపై దాడి
- ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు
- నిద్రావస్థలో మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. నిత్యం ఏదో ఒక చోట చిన్నారులు, వాహనదారులు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయి. చిన్నపిల్లల్ని బయటకు పంపించాలంటే హడలిపోతున్నారు. హరీస్ పేట పెట్రోల్ బంకు వెనుక రోడ్డుపై ఆడుకుంటున్న ఓ చిన్నారిపై వీధి కుక్కలు గుంపుగా వచ్చి దాడి చేశాయి. ఇలాంటి ఘటనలు నిత్యం పట్టణంలో జరుగుతున్న కుక్కల కుక్కల్ని నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో భయం గుప్పెట్లో తాము తిరగాల్సి వస్తోందని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 33 వార్డులు ఉండగా 2పిహెచ్సిలు, ఏరియా వైద్యశాల ఉంది. ఆయా వార్డుల్లో వీధి కుక్కల దాడుల్లో పలువురు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. హారిస్‌పేటలో కుక్కల దాడిలో చిన్నారి చేతులు, కాళ్లపై కరిచి తీవ్రంగా గాయపర్చింది. చిన్నారి కేకలు విన్న స్థానికులు వెంటనే కుక్కలను తోలడంతో ప్రాణాపాయం తప్పింది. చిన్నారి తల్లిదండ్రులు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. గతంలో విఠల్ నగర్‌లో ఓ చిన్నారిపై కుక్కలు దాడి చేసి కంటికి వద్ద తీవ్ర గాయాలు చేశాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్డీఓ కార్యాలయం వద్ద గుంపులుగా వీధి కుక్కలు

సాకులు చెబుతున్న అధికారులు

కౌన్సిలర్లు వాళ్ళ వార్డుల్లో వీధి కుక్కల బెడద గురించి పలుమార్లు కౌన్సిల్‌లో చర్చించారు. సమస్యను చైర్మన్ మించాల సాంబశివరావు దృష్టికి తీసుకువచ్చారు. నివారణ చర్యలు ఆచరణలో పెట్టాల్సిన అధికారులు మాత్రం తాత్కాలిక సమాధానాలు చెబుతూ దాట వేస్తున్నారు. వీధి కుక్కలను పట్టుకోవటంపై కొందరు జంతు ప్రేమికులు కేసులు పెడుతున్నారని చెబుతున్నారు. ఇలాంటి కేసులను సాకుగా చూపి యంత్రాంగం తమకెందుకు అన్నట్లుగా వ్యవహరించటం గమనార్హం.

ప్రాణాలు పోయే ప్రమాదం

కుక్కల బెడద నుంచి కాపాడాలని నెత్తినోరు కొట్టుకుంటున్నా సమస్య పరిష్కారం కావటం లేదు. ప్రజలపై కుక్కలు దాడి చేసినప్పుడే ఇలాంటి చర్చ జరుగుతుంది. తరువాత సర్వ సాధారణమై పోతుంది. కుక్కలను పట్టుకొని సంతాన ఉత్పత్తి జరగకుండా వ్యాక్సిన్లు వేయాలని అధికారులకు ప్రభుత్వం సూచనలు చేస్తున్నప్పటికీ మునిసిపాలిటీ పరిధిలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. లేకపోతే ఐదారు కుక్కలు ఒకేసారి దాడికి పాల్పడితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ఈ ఘటనలపై బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బెడద నుంచి తమని కాపాడాలని కోరుతున్నారు.

భూసేకరణ వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులకు భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. జాతీయ రహదారుల పనుల పురోగతిపై స్థానిక కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. జిల్లాలో వెళ్లే జాతీయ రహదారులు 544జి, 167ఎ, 16, 544డి ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు కావాల్సిన భూ సేకరణలో ఉండే సమస్యలు పరిష్కరించి రహదారుల పురోగతి మెరుగుపర్చే విధంగా అధికారులు పనిచేయాలని అన్నారు. రహదారి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. బాపట్లలో రైల్వే ట్రాక్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు కావలసిన భూసేకరణ విషయమై అధికారులను ఆరా తీశారు. రెవిన్యూ, రైల్వే అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. బాపట్ల రైల్వే స్టేషన్ పరిసరాల అభివృద్ధికి స్థల సేకరణ విషయంలో సహాయ సహకారాలు అందిస్తామని, జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని రైల్వే అధికారులకు తెలిపారు. డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ల్యాండ్ ఎక్విజిషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, వీక్షణ, బాపట్ల, చీరాల ఆర్‌డిఒలు పి గ్లోరియా, చంద్రశేఖర్, అద్దంకి, జె పంగులూరు, చీరాల, పర్చూరు, కారంచేడు తాహసీల్దార్లు, జాతీయ రహదారులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్ వి వినోద్ కుమార్

అధ్వానంగా బోడవాడ, రమణయపాలెం రహదారి

- గుంతలు పూడ్చి మరమ్మతులు చేయాలి
- మలుపుల వద్ద ప్రమాద హెచ్చరికల బోర్డులేవి?

ప్రజాశక్తి - పర్చూరు

మండల కేంద్రమైన పర్చూరు, చెరుకూరు గ్రామాల మధ్య దూరం తగ్గిస్తున్న బోడవాడ, రమణయపాలెం తారు రోడ్డు గుంతలు ఏర్పడి అధ్వాన్నంగా తయారైంది. అప్పుడే దుస్థితికి చేరిందంటే అతి సయోక్తి కాదు. ఆరు కిలోమీటర్ల మేర వేసిన సింగిల్ వే తారు రోడ్డు చెరుకూరుకు వెళ్లే ప్రయాణికులు, వాహన దారులు, ఆయా గ్రామాల పొలాలకు చేరుకునే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. పర్చూరు నుండి చెరుకూరు వెళ్లడానికి 5 కిలోమీటర్ల దూరం ఈ తారు రోడ్డు గుండా వెళ్తే తగ్గుతుంది. ఈ రోడ్డును పిఎం గ్రామ సడక్ యోజన క్రింద ఏడాదిన్నర క్రితం వేశారు. అప్పుడే రోడ్డు పెచ్చులు లేవడం, గుంతలు ఏర్పడడం, గ్రావెల్‌పైకి లేవడంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మలుపులు ఉన్నచోట ప్రమాదాలు జరకకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కల్వర్ట్ వద్ద రెండు వోట్ల భారీ గోతులు ఏర్పడ్డాయి. ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. చేసిన ఖర్చు బూడిదలో పోసిన పన్నీరు చందాన మారుతుందని ప్రజలకు విమర్శిస్తున్నారు. ఈ మార్గంలో జిల్లా కేంద్రమైన బాపట్ల వెళ్లేందుకు ఆయా గ్రామాల ప్రజలు తక్కువ దూరంలో ప్రయాణించవచ్చు. ఇంత ప్రాధాన్యత సంతరించుకున్న రహదారిని వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బోడవాడ, రమణయపాలెం తారు రోడ్డు దుస్థితి

మాట్లాడుతున్న బార్ అధ్యక్షుడు జాన్‌బాబు

వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం

ప్రజాశక్తి - పర్చూరు

వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందజేయనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జాన్ బాబు తెలిపారు. నేతాజీ, బృందావనం వృద్ధుల ఆశ్రమంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూడని పిల్లల నుండి భరణం కోరవచ్చని అన్నారు. అలాగే ఆస్తులు పొందవచ్చని తెలిపారు. వృద్ధులకు సహాయం చేయడానికి చట్టం 2007 ఉందని, ఆ చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ అజయ్ కుమార్, న్యాయవాది పవన్ కుమార్ పాల్గొన్నారు.

అనుమతి లేని పెంట్ హౌస్ సెంట్రింగ్ తొలగింపు

అనధికార కట్టడం తొలగింపు

ప్రజాశక్తి - చీరాల

ప్రభుత్వ అనుమతులు లేకుండా అనధికారికంగా భవనాలు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పట్టణ ప్రణాళిక అధికారి కాసా శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని దర్బార్ రోడ్డులో అనధికార నిర్మాణాన్ని సోమవారం అడ్డుకున్నారు. 12వ వార్డు సర్వే నెంబర్ 348, 349లో అనుమతి లేకుండా రెండో అంతస్తుపై పెంట్‌హౌస్ నిర్మాణం చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు వెంటనే సెంట్రింగ్ తొలగించారు. ప్రభుత్వం బిపిఎస్ స్కీం గడువు ఆగస్టు 31తో ముగిసిందని తెలిపారు. గడువు తర్వాత నిర్మించే అనధికార నిర్మాణాలు క్రమబద్ధీకరించేది లేదని స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పెంట్‌హౌస్ నిర్మాణం చేపట్టడంపై దృష్టిసారించి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

నివాళులర్పిస్తున్న అశోక్ బాబు

పడమటి తిరుపతమ్మకు నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని సూరేపల్లి పంచాయతీ పరిధిలోని తాతావారిపాలెంకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు, వైసిపి మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు తల్లి పడమటి తిరుపతమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు వైసిపి నాయకులతో కలిసి తిరుపతమ్మ మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపిపి డివి లలిత కుమారి, ఎంపిటిసి కొతరపు పద్మావతి, సర్పంచి మోర్ల విజయలక్ష్మి, సత్యనారాయణ ఉన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న రొయ్యల లారీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని కనగాల గ్రామ శివారులోని బైపాస్ వద్ద రొయ్యల లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా విద్యుత్ స్తంభం విరిగిపోయింది. విద్యుత్ సిబ్బంది స్తంభాన్ని వెంటనే సరిచేసి విద్యుత్ పునరుద్ధరించారు. భీమవరం నుండి ప్రకాశం జిల్లా వైపు వెళుతున్న లారీ బోల్తా పడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్జీ దారులతో మాట్లాడుతున్న ఎస్‌పి హర్షవర్ధన్ రాజు

అర్జీలను పరిష్కరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలని ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులతో ఎస్‌పి ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని చట్టపరిధిలోని పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు. వివిధ సమస్యలపై 130 ఫిర్యాదులు అందాయి. అందిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరాలు తెలియజేసి తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలని ఆదేశించారు. ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో పరిష్కారించాలని అధికారులను సూచించారు. ఫిర్యాదు అందజేసేందుకు వచ్చిన వారిలో కొంత మంది వద్ధులు, నడవలేని స్థితిలో ఉన్నవారు వస్తారని అలాంటి వారి పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి సత్వర న్యాయం అందిస్తామని భరోసా కలిగించాలన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాల యాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో కూడా అందజేయవచ్చునని ఎస్‌పి తెలిపారు. సివిల్/భూ/ఆర్థిక తగాదాలు, అత్తరింటి వేధింపులు,ఉద్యోగాలు పేరిట మోసాలు, చీటింగ్ కేసులపై ఎక్కుగా ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో పిసిఆర్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఒంగోలు రూరల్ సిఐ ఎన్.శ్రీకాంత్ బాబు, పొదిలి సిఐ ఎం.రాజేష్ కుమార్,గిద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య, పామూరు సిఐ ఎం.శ్రీనివాసరావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్ రావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్షను హక్కును కాపాడుకుందాం

- సమస్యల పరిష్కారం కోసం పోరు
- పెన్షనర్ల విద్రోహదినంలో వక్తల పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

పెన్షను ఏ ఒక్కరి దయాభిక్ష కాదని, ఉద్యోగులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దాని కాపాడుకుందామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కలెక్టరేట్ వద్ద ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో (ఎపిఆర్‌పిఎ) పెన్షనర్ల విద్రోహదినం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వరంగం లోని బిఎస్ఎన్ఎల్, బ్యాంకు, యుజిసి రాష్ట్ర ప్రభుత్వ రంగంలోని పలు రంగాల పెన్షనర్ల సంఘాలు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల పట్ల అనుసరిస్తున్న విధానాలను తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. పెన్షను హక్కును కాపాడుకునేందుకు ఐక్య పోరాటం చేపడతామని ప్రకటించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు జి.శేషయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు ఎవి. పుల్లారావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో మూడు నాలుగు దశాబ్దాల పాటు పనిచేసిరాజ్యాంగ బద్ధంగా నెల వారీ పొందుతున్న పెన్షనుపై పాలక వర్గాలు ఆంక్షలు విధించడం శోచనీయమన్నారు. ఎఐబిడిపిఎ (బిఎస్ఎన్ఎల్) విశ్రాంత యూనియన్ జిల్లా కార్యదర్శి జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం 70 శాతం ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు,పెన్షన్లుకు ఖర్చు చేస్తున్నట్లు ప్రజల్లోకి దుష్ప్రచారం చేస్తున్నట్లుగా ఆరోపించారు. సంఘ జిల్లా గౌరవ సలహాదారు మీగడ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఇపిఫ్ పెన్షనర్లు, రైటర్ అయిన సిపిఎస్ ఉద్యోగులు ఒకే తాటిపై నిలిచి పెన్షను హక్కులు పొందేందుకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాంబాబు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఇపిఎఫ్ పెన్షను దారులకు కనీస పెన్షన్ 9000, డిఎతో కలిపి చెల్లించాలన్నారు. బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు పికె.రాజేశ్వరరావు, రత్నం, వెలిది పార్థసారథి మాట్లాడుతూ బ్యాంకు పెన్షనర్ల సమస్యలను ఏకరువు పెట్టారు. బ్యాంకులో పనిచేసి రిటైర్డ్ అయ్యే నాటికి ఉన్న మూల వేతనం పరిగణలోకి తీసుకుని పెన్షను అమలు చేయడం వల్ల జిఎం స్థాయి ఉద్యోగి కి కేవలం రూ 10వేలు పెన్షను అమలు చేయడం శోచనీయమన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు మాట్లాడుతూ ఉద్యోగుల ,ఉపాధ్యాయుల పెన్షనర్ల గురించి ప్రజల్లో తప్పుడు ప్రచారం చేపడుతున్న రాజకీయనేతలు, వారు పొందే పెన్షన్, కార్పొరేట్ కంపెనీలకు అందించే రాయితీ, రుణమాఫీ గురించి ఎందుకు ప్రచారం చేయరని నిలదీశారు. ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుట యూనియన్ నాయకుడు బివి.రావు మాట్లాడుతూ ఆర్‌టిసిలో కేవలం రూ.1,000 నుంచి రూ. 5000 పింఛను మాత్రమే వస్తోందని, అతి తక్కువ పెన్షనుతో ఎలా మనుగడ సాగించాలని ఆయన ప్రశ్నించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో మూడు నాలుగు దశాబ్దాల పాటు శ్రమించి సంపద సృష్టించడంలో కీలక భూమిక పోషిస్తున్న ఉద్యోగుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో టివిఆర్.సుబ్బారావు జి. పిచ్చయ్య, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ఎపిఆర్‌పిఎ నాయకులు ధూళిపాల వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, దేవదానం ,జి. నరసయ్య, జి.రాఘవరావు, జి.వెంకట రామయ్య, శీలం సుబ్బారావు , దానం, నారాయణ , మాలకొండ రెడ్డి కష్ణమూర్తి, కె.నారాయణ, మోహన్ రావు, శ్రీనివాసులు, సంజీవరావు ,బి. రమణయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంఘ గౌరవాధ్యక్షులు ఎవి. పుల్లారావు

అర్జీదారులకు భోజన ఏర్పాటు సంతోషదాయకం

- బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి – బాపట్ల జిల్లా

అర్జీదారులకు భోజనం పెట్టడం సంతోషదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు రెడ్ క్రాస్, కలెక్టరేట్ ద్వారా కల్పిస్తున్న ఉచిత భోజన సౌకర్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. మొత్తం 180 అర్జీదారులు వచ్చారు. వారితో పాటు వచ్చిన ఇద్దరు, ముగ్గురికి కూడా భోజనం పెట్టారు. రెడ్‌క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలను కలెక్టర్ ప్రశంసించారు. కలెక్టరేట్ నుంచి అందిస్తున్న ఆర్థిక సాయంతోనే ద్వారానేఉచిత భోజనాన్ని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ భోజన పదార్థాలను పరిశీలించారు. కడుపునిండా అన్నం పెడుతున్నారా లేదా అని భోజనం చేస్తున్న వారిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. చాలినంత వడ్డిస్తున్నారా, అన్నం, కూరలు రుచిగా ఉంటున్నాయా లేదా అని ఆరా తీశారు. అక్షయపాత్ర నుంచి తెప్పించిన నాణ్యమైన, రుచిగల ఆహారాన్ని అర్జీదారులకు అందిస్తున్నట్లు రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు నారాయణ బట్టు కలెక్టర్ దష్టికి తెచ్చారు. ప్రతి సోమవారం 300 నుంచి 400 మందికి ఉచితంగా భోజనం పెడుతున్నామన్నారు.

ఉచిత భోజన పథకాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అన్ని ఉచితంగానే

కొప్పు వెంకటేశ్వరరావు, నగరం మండలం

అర్జీ ఇవ్వడానికి వస్తే ఉచితంగానే భోజనం పెట్టారు. చాలా రుచిగా ఉంది ఇంట్లో తిన్నట్టుగానే తప్తిగా తిన్నాను. చాలా సంతోషంగా ఉంది. కలెక్టర్ నూరేళ్లు చల్లగా ఉండాలి.

భోజనం బాగుందయ్యా

ఏసు కుమారి, చుండూరు మండలం

పొలం సమస్య చెప్పుకోవడానికి వచ్చాను. అర్జీ ఇచ్చాక ఇంటికి వెళ్లాలంటే చాలా సమయం పడుతుంది. హోటల్ కి వెళ్తే బోలెడని డబ్బులు ఖర్చు అవుతాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ భోజనం చేయండి అని కలెక్టరేట్ సిబ్బంది చెప్పారు. భోజనం చాలా బాగుంది. ఉచితంగా భోజనం పెట్టారు.

భోజనం చాలా రుచిగా ఉంది

గంగాధర్, కర్లపాలెం

అర్జీ ఇవ్వడానికి వచ్చిన అందరికీ ఉచితంగా భోజనం పెట్టడం చాలా బాగుంది. అన్నం, కూరలు అన్ని చాలా రుచిగా ఉన్నాయి. పేదలను కనికరించడం సంతోషంగా అనిపించింది.

కడుపునిండా పెట్టారయ్యా...

సంసోను, అర్జీదారుడు
కారుమూరివారిపాలెం గ్రామం

స్థలం సమస్య గురించి చెప్పుకోవడానికి చుండూరు నుంచి వచ్చాం, అర్జీ ఇచ్చి వెళ్దామని అనుకున్నా. నాకు షుగర్ ఉంది. ఆకలి వేసి ఒళ్లంతా చెమటలు పట్టాయి. ఉచిత భోజనం ఉంది. తిని వెళ్ళండి అని రెడ్ క్రాస్ వాళ్ళు చెప్పారు. వెళ్లితే కడుపు నిండా పెట్టారు. బాగా రుచిగా ఉంది.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-దర్శి

దర్శిలోని అద్దంకి రోడ్డులో నివాసం ఉంటున్న కామంచి రవి ఇటీవల ప్రమాడానికి గురయ్యాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రవి చికిత్స నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాద్, కన్వీనర్ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడు బసవయ్య, ప్రధాన కార్యదర్శి జి.వేణు, ట్రెజరర్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు ఖాదర్ మస్తాన్, సంగు కొండలు, సిహెచ్.రోశారావు, నీరుకట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పిల్లల దత్తత చట్టబద్ధంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పిల్లల దత్తత ప్రక్రియ చట్టబద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మిషన్ వాత్సల్య పథకంపై స్త్రీ,శిశు సంక్షేమ శాఖ రూపొందించిన వాల్ పోస్టర్ కలెక్టరేట్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం కింద దత్తత ప్రక్రియ జరుగు తుందన్నారు. ప్రతి ఏడాది నవంబర్‌లో దత్తత మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా దత్తత ప్రక్రియ నిర్వహించేవారని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెత్త కుండీలు, చెత్త కుప్పలు, కాలువలు, చిల్ల చెట్ల వద్ద పడవేసిన అనాథ శిశువులకు శిశు గహంలో ఆశ్రయం కల్పిస్తున్నట్లు తెలిపారు. వారిని దత్తత ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్‌ఒజి.గంగాధర్ గౌడ్, ఆర్‌డిఒ గ్లోరియా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ పీడీ రాధా మాధవి తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్